క్లుప్తంగా

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయండి



నివాళి అర్పిస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ప్రతీఒక్కరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని రామగిరి మండలం వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ శ్రీలారపు లక్ష్మణ్, ఆలిండియా అంబేడ్కర్ సంఘం జిల్లా నాయకుడు బూడిద సమ్మయ్య అన్నారు. అంబేడ్కర్, పూలేల జ్ఞాన మాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ చౌరస్తా ఏరియాలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. రాజ్యాంగం ప్రాముఖ్యతను గ్రామ, పట్టణ, నగర ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయాలని కోరారు. బహుజన వర్గాల ప్రజలు ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు నిరుపేద అగ్రవర్ణ ప్రజలు అంబేడ్కర్ ఆలోచన విధానాన్ని అవలంబిస్తూ యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాయకులు రమేశ్, మోహన్, సందీప్, శ్రీనివాస్, సదన్న, రాజేశ్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ప్రతిభ



రాష్ట్రస్థాయి బహుమతులతో విద్యార్థులు

గోదావరిఖనిటౌన్: అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి చేతిరాత పోటీల్లో గోదావరిఖని రమేశ్‌నగర్‌కు చెందిన వాసవ్య విద్యాలయం నుంచి 9 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి బహుమతులు అందుకున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులను ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. చేతి రాతలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో బహుమతులను అందుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ బండి విక్రమ్‌వర్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

వేలాల జాతరకు ప్రత్యేక బస్సులు

గోదావరిఖనిటౌన్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 26వ తేదీన మంచిర్యాల జిల్లా వేలాలలో జరిగే జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం తెలిపారు. 25 నుంచి 27వ తేదీ రాత్రి వరకు ప్రతీరోజు 25 బస్సులు గోదావరిఖని బస్‌స్టేషన్ నుంచి ఇందారం టీకుమట్ల కిష్టాపూర్ మీదుగా వేలాలకు బస్సులు నడపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గోదావరిఖని నుంచి వేలాలకు పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50చార్జీ ఉంటుందని ఆయన తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

ఓటమి భయంతోనే కుట్రలు చేస్తున్నారు

సుల్తానాబాద్: ఓటమి భయంతోనే తనపై కుట్రలు చేస్తున్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని హైకోర్టును ఆశ్రయిస్తే విచారణకు ఆదేశించారని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 11పై తనకు మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తేజ్‌దీప్ రెడ్డి కోమటిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు దాసరి ఉష, ఉప్పు రాజ్‌కుమార్, పెంచాల శ్రీధర్, బెక్కం ప్రశాంత్, మహేశ్, రాజుయాదవ్, పల్లె మధు, మెట్టు సమ్మయ్య, సలేంద్ర శ్రీనివాస్, జైపాల్, లవన్‌కుమార్ పాల్గొన్నారు.

పుణ్యస్నానాలకు గోదావరి నీటిని విడుదల చేయాలి

గోదావరిఖని: పారిశ్రామిక ప్రాంత సమీపంలో ఉన్న గోదావరి నదిలో శివరాత్రి పుణ్యస్నానాలు చేసేందుకు నీటిని విడుదల చేయాలని సీపీఐ నాయకులు గౌతం గోవర్ధన్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గోదావరి నదిలో నీళ్లు లేవని, నది పూర్తిగా ఎండిపోయిందన్నారు. శివరాత్రి పండుగకు పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తాత్కాలికంగా నీటిని విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కృషి చేయాలన్నారు. ఈనెల 26న మహాశివరాత్రి పండుగ సందర్భంగా చాలా మంది భక్తులు నదిలో పుణ్యస్నానాలు ఆచరించి సమీపంలో ఉన్న ఆలయాల్లో పూజలు చేసి ఉపవాసం, జాగరణ చేస్తారన్నారు.

రోడ్డు పక్కనే చెత్తకుప్పలు

గోదావరిఖని: స్థానిక జీడీకే-1 ఇంక్లయిన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డుకు ఇరువైపులా చెత్తకుప్పలు పేరుకుపోయాయి. వాటిని వెంటనే తొలగించేలా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కొన్నినెలలుగా ఇక్కడ డంపు చేసిన చెత్తకుప్పలను తొలగించడం లేదు. చికెన్ వ్యర్థాలు ఇట్టి చెత్త కుప్పలపై పోయడంతో దుర్గంధంగా మారింది. దీనిపై వెంటనే చర్యలు తీసుకొని చెత్తను తొలగించాలని సీపీఐ నాయకులు టి.రమేశ్‌కుమార్ కోరారు.



రోడ్డు పక్కనే ఉన్న చెత్తలో పందుల స్వైర విహారం



కాల్వశ్రీరాంపూర్: జాఫర్‌ఖాన్‌పేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జూలపల్లి: వడ్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట ప్రాథమిక పాఠశాలలో 2007–08లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు.

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009–10లో పదో తరగతి చదువుకున్న మిత్రులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించరు. తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. గురువులు రఘుకిశోర్, కమలాకర్‌రెడ్డి, మోహన్, లక్ష్మీరాజం, శ్రీనివాస్, శంకరయ్య, పూర్ణచందర్, వడ్కాపూర్, కాచాపూర్, కీచులాటపల్లె, బాలరాజుపల్లె, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వండి

యైటింక్లయిన్‌కాలనీ: పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పార్టీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి కోరారు. యైటింక్లయిన్‌కాలనీలో ఆదివారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పార్టీతోనే సాధ్యమవుతాయన్నారు. ఈనెల 27న నిర్వహించనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలపించాలని కోరారు. పార్టీ నాయకులు రమేశ్, భూమయ్య, ముకిరి రాజు, దాసరి శ్రీనివాస్, కుమార్, అనిల్, బాలయ్య, దేవేందర్, నాగేందర్ ఉన్నారు.



ఓటు వేయాలని కోరుతున్న సంధ్యారాణి

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

కమాన్‌పూర్: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర క్రెడిట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సమావేశంలో వైనాల రాజు, భూంపెల్లి రాజయ్య, శ్రీనివాస్, తిరుపతి, మధు, రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

జూలపల్లి: కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, సింగిల్‌విండో చైర్మన్ వేణుగోపాలరావు కోరారు. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి ఓటు వేయాలని మండలంలోని తేలుకుంట, నాగులపల్లె, చీమలపేట, పెద్దాపూర్ గ్రామాల్లో పట్టభద్రులను కలిసి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు లోక జలపతిరెడ్డి, మంద లక్ష్మణ్, రమేశ్, అంజయ్య, రవీందర్‌రెడ్డి, సంతోష్, బొట్ల వెంకటేష్, పెసరు స్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.



జూలపల్లి: ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ అభ్యర్థికి డిగ్రీ అతిథి అధ్యాపకుల సంఘం మద్దతు

మంథని: పదేళ్ల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వెట్టిచాకిరీ చేస్తున్న డిగ్రీ అతిథి అధ్యాపకుల సేవలను గుర్తించి గౌరవ వేతనాన్ని రూ.50వేలకు పెంచుతానని తమ మేనిఫెస్టోలో చేర్చిన కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్నట్లు డిగ్రీ అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉడుత ముకుందం అన్నారు. ఆదివారం మంథనిలో మంత్రిని కలిసి మద్దతు తెలిపారు. ఉపాధ్యక్షుడు అమర్నాథ్, అతిథి అధ్యాపకులు మానస, ఫర్హానా, రజిత, కృష్ణ, శ్వేత బిందు, సహజ ఉన్నారు.

ప్రసన్న హరికృష్ణకు మద్దతు



మాట్లాడుతున్న విజయకుమార్

సుల్తానాబాద్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణకు తమ మద్దతు తెలుపుతున్నట్లు ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నారమళ్ల విజయ్‌కుమార్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని కోరారు. ప్రైవేట్ గురువులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రసన్న హరికృష్ణ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు గురువులందరూ ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎలిగేడు: ఎలిగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986–87లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కరీంనగర్ శివారులోని ఫంక్షన్ హాలులో సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థి గర్రెపెల్లి సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు



ఉత్సవాలకు ముస్తాబైన ఉప్పరపల్లెలోని శివగట్టు ఆలయం

ఓదెల: మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలోని శివగట్టు మల్లన్న ఆలయం మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 26న బుధవారం జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు ముందస్తుగా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు మ్యాకల వెంకటేశ్ తెలిపారు. శివరాత్రి రోజున ఉదయం నుంచి శివగట్టు మల్లికార్జునస్వామికి భక్తులు మొక్కులు చెల్లిస్తారు. ఉదయం ప్రారంభమయ్యే ఉత్సవాలు రాత్రిపూట జాగరణతో తెల్ల వారు జాము వరకు ముగుస్తాయని, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఉద్యమకారులకు ప్రశంస పత్రాలు



ప్రశంస పత్రాలతో ఉద్యమకారులు

మంథని: తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర చరిత్ర పుస్తకం, ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యమ ప్రశంస పత్రాలను ఆదివారం అందించారు. మంథని విద్యార్థి యువత కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్, డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేందర్, రాష్ట్ర మహిళా నాయకురాలు అక్కపాక లక్ష్మి, మంథని మండల అధ్యక్షుడు కాసిపేట సాంబయ్య, ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, నాయకులు మంథని సంపత్, కుడుదుల లక్ష్మీనారాయణ, రొడ్డ లింగయ్య, ముస్కె ఈశ్వరి, జీముడా కొండన్న, కండేల సమ్మయ్య, తాటి బుచ్చయ్యగౌడ్, మిర్యాల రామ్‌రెడ్డి, ముస్కుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

రామగిరి: జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో ఆర్టీఐ కార్యకర్త రాజలింగమూర్తి హత్యను జాతీయ మానవ హక్కుల కమిటీ తరఫున ఖండిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని ఆదివారం బేగంపేట గ్రామంలో మండల అధ్యక్షుడు సందెల శ్రీనివాస్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. హత్యకు పాల్పడటం దారుణమని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీబీ సీఐడితో విచారణ జరిపించాలని, హత్యతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న వారిని పోలీసుశాఖ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డతో పాటు పలు ప్రభుత్వ భూముల విషయాల్లో పిటిషన్లు వేయడం, భూ సమస్యలకు సంబంధించిన వివాదాల్లో కీలకంగా వ్యవహరించిన లింగమూర్తిని హత్య చేయడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అవినీతిని ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడం సమంజసం కాదని, రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

రేపు బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

గోదావరిఖని: రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం 25న స్థానిక మార్కండేయకాలనీ శ్రీలక్ష్మీఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి నియోజకవర్గంలోని మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ప్యాక్స్ కమిటీలు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

సొంత గూటికి సెగ్గెం రాజేశ్

మంథని: మంథనికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శనివారం రాత్రి కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీలోకి చేరాడు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా

మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ప్రజలకు మినరల్ వాటర్ అందించాలన్న ఉద్దేశంతో మాజీ సర్పంచ్ ఓరుగంటి కొమరయ్య గౌడ్ సొంత నిధులతో ఏర్పాటు చేయడం శుభ పరిణామమని కొనియాడారు. మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి



సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి వెళ్లేందుకు గాను రైల్వే అండర్ బ్రిడ్జితో భారీ వాహనాలకు బ్రేక్ పడింది. కరీంనగర్-పెద్దపల్లి రైల్వే లైన్ ఉండగా సాంబయ్యపల్లి నుంచి గొల్లపల్లికి వెళ్లే దారిలో అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేశారు. ఆ బ్రిడ్జి ఎత్తు తగ్గడంతో భారీ వాహనాలు బస్సు, లారీలు దాని కింద నుంచి వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ ఊరికి బస్సు, లారీలు వెళ్లాలంటే మొగ్దుంపూర్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

రామగిరి: అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్‌గా కొలిపాక నాగేశ్వరరావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. పీఅండ్‌పీ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏపీఏ గనిలో పనిచేసే అధికారులు, కార్మికులు సమష్టి కృషితో విధులు నిర్వహిస్తూ, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సూచించారు. నిర్దేశిత లక్ష్య సాధనకు సమష్టి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్‌వోటూ జీఎంలు గుంజపడుగు రఘుపతి, బండి సత్యనారాయణ, ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం, మేనేజర్ కె.జనార్దన్ అధికారులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న పీఅండ్‌పీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్జీ–3 జీఎం ఎస్.సుధాకర్‌రావు

సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

రామగిరి: సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని టీజీటీపీసీ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని సెంటినరికాలనీ శ్రీపాద భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రంలో ప్రజాపాలనతో ముందుకు సాగుతోందన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేక తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్‌కు ఓటు వేసేలా ఇంటింట ప్రచారం చేయాలని ఆయన సూచించారు. సింగరేణి ఉద్యోగులు, పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, నాయకులు తోట చంద్రయ్య, వనం రాంచందర్‌రావు, ఆరెల్లి కొమురయ్య, కొరుకొప్పుల తులసీరాం, చిందం మహేశ్, బర్ల శ్రీనివాస్, ఎల్లె రామ్మూర్తి, కందె పోచం, మద్దీ రాజ్‌కుమార్, సందెల కుమార్, బంక్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



బోర్‌వెల్‌ను వినియోగంలోకి తీసుకురండి

సుల్తానాబాద్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ప్రయాణికుల కోసం అధికారులు బోర్‌వెల్ వేశారు. ఇటీవల కాలంలో రోడ్డు ముందు స్థలాన్ని లీజుకు ఇచ్చారు. మట్టి విపరీతంగా పోయడంతో బోర్‌వెల్ అందులోకి కూరుకుపోయింది. ప్రయాణికులకు వేసవికాలం దృష్ట్యా వినియోగంలోకి తీసుకువచ్చేలా ఆర్టీసీ అధికారులు స్పందించి బోర్‌వెల్‌కు వెంటనే మరమ్మతు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా పాండు

సుల్తానాబాద్: పట్టణానికి చెందిన ఆడెపు పాండును బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా జిల్లా అధ్యక్షుడే నల్లవెల్లి శంకర్ ఉత్తర్వు కాపీని అందజేశారు. ఆదివారం పెద్దపల్లిలో నియామకం పత్రం అందజేశారు. పాండు మాట్లాడుతూ బీసీ సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



నియామక పత్రం అందజేస్తున్న శంకర్